క్లుప్తంగా

'వడగండ్ల' బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



రేకులు పడి చేయి విరిగిన బాధితురాలిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భగత్

గుర్రంపోడు: వడగండ్ల వానకు తీవ్ర నష్టం జరిగిన మండలంలోని కొప్పోలు పరిసర ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్ పర్యటించి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రేకులు విరిగిపడి చేయి విరిగిన రుద్రాక్షి లావణ్య అనే మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా ఇంటి పైకప్పులు ఎగిరిపోయిన పలు ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు రూపొందించాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇచ్చారు. 3750 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ఎమ్మెల్యేకు నివేదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనుంజయ, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, సర్పంచ్ తిరుడుగు జ్యోతి లింగారెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, సింగం ప్రవీణ్‌కుమార్,దోటి చంద్రమౌళి, చాడ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

గుమ్మడవెల్లిలో 'ప్రజల వద్దకే ఆర్టీసీ'

కొండమల్లేపల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి అన్నారు. బుధవారం మండలంలోని గుమ్మడవెల్లిలో నిర్వహించిన 'ప్రజల వద్దకే ఆర్టీసీ' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సురక్షిత ప్రయాణానికి ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగి ఎన్వీ నారాయణ, గుమ్మడవెల్లి సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్, ఉప సర్పంచ్ రాజలింగం, బోడ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



గెల్లు శ్రీనివాస్‌ను సన్మానించిన జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్: రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గెల్లు శ్రీనివాస్‌ను బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హైదరాబాద్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని గెల్లు శ్రీనివాస్‌ను ఆయన కోరారు.

పోడు హక్కు పత్రాలు ఆపడం సరికాదు



మాట్లాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్‌నాయక్

పెద్దవూర: సాగులో లేరనే సాకుతో అటవీ అధికారులు పోడు హక్కు పత్రాలు ఆపడం సరికాదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ నరేష్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పాట్లవానితండాలో ఆయన రైతులతో కలిసి మాట్లాడారు. గ్రామ ఎఫ్ఆర్‌సీ కమిటీ, గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపిన రైతులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఎఫ్ఆర్‌సీ కమిటీ సూచనలు పాటించకుండా అటవీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రమావత్ రాందాస్, హనుమ, రమేష్, కేశ్య, రాజేందర్, లక్ష్మణ్, బిక్కు, శ్రావణి, కమల, భారతి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



దేవరకొండ: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు



హాలియా: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భగత్ తదితరులు



హాలియా: నివాళులర్పిస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



పెద్దవూర: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



డిండి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చింతపల్లి: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



అడవిదేవులపల్లి: మొల్కచర్లలో నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు



మాడుగులపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



తిరుమలగిరి(నాగార్జునసాగర్): తహసీల్దార్ కార్యాలయంలో..



నాగార్జునసాగర్: జెన్‌కో కార్యాలయంలో నివాళులర్పించిన ఉద్యోగులు



మిర్యాలగూడ టౌన్: నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు



వేములపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సునీత తదితరులు



త్రిపురారం: నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్ఐ శోభన్‌బాబు



మిర్యాలగూడ అర్బన్: నివాళులర్పిస్తున్న కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి: దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో గల భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన రుద్రాభిషేకం, మహాచండీ యాగంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సలహాదారుడు పస్నూరి యుగేంధర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రూనాయక్, మేకల శ్రీనివాస్‌యాదవ్, సేనావత్ రాంబాబునాయక్, సర్పంచ్ శ్రీరాములు, కృష్ణయ్య, సత్యనారాయణ, రమావత్ తులసిరాం, బొడ్డుపల్లి కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలి

మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు.



కొండమల్లేపల్లి: మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, పస్నూరి యుగేందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

డిండి: మండలంలోని కందుకూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మంద దావీదు మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దావీదు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉప్పుగంటి ప్రశాంత్ రావు, జానరెడ్డి, విష్ణు తదితరులున్నారు.

దేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోంది

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్

పెద్దవూర: తన ముందుచూపుతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశం మొత్తం కోరుకుంటోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం పెద్దవూర మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలోనూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పొరపాటున బీఆర్‌ఎస్ పార్టీకి కాకుండా వేరే పార్టీకి ఓటు వేస్తే మళ్లీ చీకటి రోజులను చూడాల్సి వస్తుందని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్‌లు వెంకటేశం, చర్ల చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, నాయకులు సాదం సంపత్, గోన విష్ణువర్ధన్‌రావు, కర్ణ బ్రహ్మారెడ్డి, గజ్జెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భగత్, చిత్రంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ తదితరులు

ఎమ్మెల్యే పరామర్శ..

త్రిపురారం: మండలంలోని రాగడప గ్రామానికి చెందిన రేలా సైదయ్య మాటూరు గ్రామ పరిధిలోని దుబ్బతండా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం ఎమ్మెల్యే భగత్ మృతుడు రేలా సైదయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సైదయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుడి కుమారుల చదువుకు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఆయన వెంట ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, మహిళ అధ్యక్షురాలు మాధా ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుర్రంపోడు: మండల పరిధిలోని కొప్పోలు గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వడగండ్ల వర్షానికి నష్టపోయిన బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడగండ్లు, ఈదురుగాలులతో తీవ్రంగా ఆస్తి, పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి బాధితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త నాగరాజు, ఎంపీటీసీ ఆవుల వెంకన్న, నాయకులు కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి, కమతం జగదీశ్వర్‌రెడ్డి, మేడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కొప్పోలులో బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న కుందూరు జైవీర్‌రెడ్డి

కార్మిక హక్కులను కేంద్రం కాలరాస్తోంది



మాడుగులపల్లిలో నల్లజెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

మాడుగులపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీలో బుధవారం కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు నిర్వహించిన 'మజ్దూర్-కిసాన్ సంఘర్ష్' ర్యాలీకి సంఘీభావంగా మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు నల్లజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అన్నివర్గాల ప్రజలు సంఘటితమై మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.

కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మిర్యాలగూడ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్ డిమాండ్ చేశారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నల్ల జెండాతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టోల్ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో శ్రీరాములు, నాగయ్య, జోలమ్మ, పాపయ్య, మేరమ్మ, మహేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్రం విఫలం

దేవరకొండ: ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కార్మికులకు నష్టం కలిగేలా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. చలో పార్లమెంట్ కార్యక్రమానికి సంఘీభావంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నల్ల జెండాలు, ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సమావేశంలో సత్తయ్య, శ్రావణ్, శ్రీను, లాలయ్య, వెంకటరమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ: దామరచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు



దేవరకొండలో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం



చింతపల్లి: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



అడవిదేవులపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు



వేములపల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

చింతపల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం మండల కేంద్రంలోని హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ మాట్లాడుతూ.. అర్ధరాత్రి అక్రమంగా బండి సంజయ్‌ను అరెస్టు చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో తెలుపకుండా పోలీసులు వ్యవహరించిన తీరు సరిగ్గా లేదన్నారు. కార్యక్రమంలో కళ్యాణ్‌నాయక్, చెనమోని రాములు, శివర్ల రమేశ్ యాదవ్, వినోద్ రాథోడ్, సముద్రాల నగేశ్, బొడ్డు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో మండల బీజేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పదో తరగతి పేపర్ లీకేజీ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకే బీఆర్‌ఎస్ ప్రభుత్వం బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చలమల సీతారాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దింటి ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి బైరు రవిచంద్ర, నాయకులు పసుపులేటి మధుసూదన్, శంకర్, తిరుపతి, అంజియాదవ్ తదితరులున్నారు.

వేములపల్లిలో..

వేములపల్లి: బండి సంజయ్ అరెస్ట్‌కు నిరసనగా బీజేపీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి మాట్లాడుతూ.. బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిలివేరు జగదీష్, నాయకులు వెంకన్న, జవ్వాజి సత్యనారాయణయాదవ్, శ్రీరామోజు రవి, ఏర్పుల వెంకటయ్య, పందిరి భాగ్యమ్మ, నిమ్మనగోటి మహేష్, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో రాస్తారోకో..

దేవరకొండ: బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం దేవరకొండ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కళ్యాణ్‌నాయక్, లాలునాయక్, గాజుల మురళి, ఉప్పల వెంకటేష్, వస్కుల సుధాకర్, జిల్లా భాస్కర్‌తదితరులున్నారు.



పెద్దఅడిశర్లపల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

పెద్దఅడిశర్లపల్లి: బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బుధవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులను గుడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వట్టిపు గోవర్ధన్, శ్రీరాములు తదితరులున్నారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ టౌన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం పార్టీ రాష్ట్ర కమిటీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్ పోలీసులు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజేపీ నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జి బండారు ప్రసాద్, బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణావత్ రతన్‌సింగ్‌నాయక్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొండపాటి వెంకట్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి తదితరులున్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో పలువురు మండల బీజేపీ నాయకులను కొండమల్లేపల్లి పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు సాంబశివగౌడ్, పాక నగేశ్, పేర్ల జితేందర్ తదితరులున్నారు.

డిండి మండలంలో..

డిండి: బండి సంజయ్‌ని అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ రాష్ట్రశాఖ పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి. కృష్ణ, నల్లగంతుల వెంకటయ్య, సింకారుర సైదా తదితరులున్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండల కేంద్రంలో బుధవారం నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి, మండల కార్యదర్శి దామెర అశోక్, పెద్దదేవులపల్లి శక్తి కేంద్రం ఇన్‌చార్జి గండికోట గోపి, వెంకన్న తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నేతలను విడుదల చేయాలని ధర్నా

హాలియా: అక్రమంగా అరెస్టు చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్‌ను వెంటనే విడుదల చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హాలియా పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీకేజీల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి వెళ్తున్న యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. పోలీసులు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో హాలియా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, సహాయ కార్యదర్శి గుర్రం అమరేందర్‌రెడ్డి, బొంగరాల ఏసురాజు, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్, గోపాల సూర్యచంద్ర, మేకల శ్రీకాంత్, తిరుమలగిరి మండల ఉపాధ్యక్షుడు రంగసాయి తదితరులున్నారు.



ధర్నా చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు